51)పాడి

ప॥ ఇంతులాల చూడరమ్మ ఇద్దరు జాణలే వీరు। చెంత రమాదేవిగూడె శ్రీనరసింహుడు॥

చ॥ సరిగొండ లెక్కుకొని సరసములాడుకొంటూ। సారిదిమోములు తొంగి చూచుకొంటాను।
విరులచెండులగొని వేటులాడుకొంటాను। సిరితోడ విహరించీ శ్రీనరసింహుడు॥

చ॥ భవనాశిలోని నీరుపై జల్లులాడుకొంటాను। నవకపు సిరులను నవ్వుకొంటాను।
జవళిగెమ్మోవులు సన్నలజూపుకొంటాను। చివన నిందరినంటె శ్రీనరసింహుడు॥

చ॥ వేమరు దొడలెక్కుక వీడుదోడులాడుకొంటా।ప్రేమమున గౌగిళ్ళ బెనగుకొంటా।
ఆముక శ్రీవేంకటాద్రి నౌభళాన నిలిచిరి। శ్రీమహాలక్ష్మితోడ శ్రీనరసింహుడు॥